Enter the Registered Number

# GS/RD/500

Series
వర్గము
**A**

Question Booklet Sl. No.
1052913

# 2026

## Paper – I

## General Studies & Mental Ability

(English & Telugu Versions)

Time : **150** Minutes
సమయము : **150** నిమిషములు

Max. Marks : **150**
మొత్తం మార్కులు : **150**

**నిర్దేశములు (Instructions in English – Next Page)**

1. ప్రశ్న పత్రములో **150** ప్రశ్నలున్నవి, ప్రతి ప్రశ్నకు **1** మార్కు కేటాయించబడినది. ప్రతి తప్పు సమాధానానికి 1/3 మార్కు తగ్గించడం జరుగుతుంది.

2. ప్రశ్న పత్రం ఇంగ్లీషులో తయారుచేయబడి తెలుగు భాషలోకి అనువదించబడింది. **సమాధాన పత్రం మదింపు చేయునపుడు ఇంగ్లీషు ప్రశ్న పత్రం ప్రామాణికముగా తీసుకొనబడును.**

3. ప్రశ్న పత్రములో అన్ని ప్రశ్నలు ముద్రింపబడినవో లేవో చూసుకొనవలెను. ప్రశ్న పత్రములో గాని, OMR సమాధాన పత్రములో గాని ఏదైనా లోపమున్నచో దాని స్థానములో వేరొకదానిని వెంటనే తీసుకొనవలెను. OMR సమాధాన పత్రములో రెండు కాపీలు కలవు. వాటిని విడదీయరాదు. మొదటి కాపీలో పెట్టిన గుర్తులు రెండవ కాపీలో కూడా వస్తాయి. మొదటి కాపీ (ఒరిజినల్) మూల్యాంకనం కోసం పంపబడును మరియు రెండవ కాపీని (నకలు) అభ్యర్థి తీసుకెళ్ళవచ్చు.

4. మీ యొక్క Registered Number ప్రశ్న పత్రము పై భాగములో వ్రాయవలెను. మొదటి పేజీ కుడివైపు పై మూలలో ప్రశ్న పత్రము యొక్క వర్గము Ⓐ అని గాని Ⓑ అని గాని Ⓒ అని గాని Ⓓ అని గాని ముద్రించబడినది. OMR సమాధాన పత్రము ఒకటవ (Side-1) కుడివైపు పై భాగములో పార్ట్ C నందు ప్రశ్నపత్రము యొక్క వర్గము Ⓐ Ⓑ Ⓒ Ⓓ లు ముద్రించబడినవి. **మీ ప్రశ్న పత్రము యొక్క వర్గమును, సమాధాన పత్రములోని సరియగు వృత్తమును బ్లూ/బ్లాక్ బాల్పాయింట్ పెన్నుతో రుద్ది నింపవలెను. జెల్ పెన్నులు/పెన్సిల్స్ ఉపయోగించకూడదు.**

**OMR సమాధాన పత్రంలో ప్రశ్న పత్రము యొక్క వర్గమును నింపు విధానము :**

ఉదా : మీ ప్రశ్న పత్రము యొక్క వర్గము **A** అయినచో, ఈ క్రింద చూపిన విధంగా నింపవలెను.

● Ⓑ Ⓒ Ⓓ

**మీ ప్రశ్న పత్రము యొక్క వర్గమును (Series), సమాధాన పత్రము ఒకటవ వైపున పార్ట్ C లో బ్లూ/బ్లాక్ బాల్పాయింట్ పెన్నుతో రుద్దకపోయినా లేక ప్రశ్న పత్ర వర్గము ఖచ్చితముగా తెలుసుకొనుటకు వీలు లేకుండా ఉన్నా, మీకు ఎటువంటి నోటీసు జారీ చేయకుండానే మీ సమాధాన పత్రము పరిగణించబడదు (Invalidated). దీనికి ఎటువంటి ఉత్తరప్రత్యుత్తరములు జరుపబడవు.**

5. పర్యవేక్షకుని (Invigilator) యొక్క సంతకం, OMR సమాధాన పత్రం పై భాగములో నిర్దేశించిన స్థలములో పొందవలెను. సదరు పర్యవేక్షకుని సంతకం OMR సమాధాన పత్రంలో లేకపోయినచో అది **పరిగణించబడదు**.

6. ప్రతి ప్రశ్నకు నాలుగు సమాధానములు ఇవ్వబడినవి. అందులో సరియగు సమాధానము ఎన్నుకొని, దానిని OMR సమాధాన పత్రంలో కేటాయించబడిన వృత్తములలో ఒక వృత్తమును పూర్తిగా రుద్ది నింపవలెను. ఒకదానికన్నా ఎక్కువ వృత్తములను నింపినచో, ఆ సమాధానము **పరిగణించబడదు**. వృత్తమును పూర్తిగా రుద్ది నింపుటకు బ్లూ/బ్లాక్ బాల్పాయింట్ పెన్ను వాడవలెను. అనవసరపు మరకలు లేదా గుర్తులు పెట్టరాదు. OMR సమాధాన పత్రంలో ఎక్కడైనా **వైట్‌నర్/బ్లేడ్/ఎరేజర్/చాక్ పౌడర్ ఉపయోగించడం లేదా OMR సమాధాన పత్రంలో సమాధానాలను మార్చడానికి ఏవిధమైన దిద్దుబాటు చర్యలు చేసినా మొత్తం సమాధాన పత్రం పరిగణించబడదు.**

**ఉదా** : ప్రశ్న యొక్క క్రమసంఖ్య **1** కి సమాధానం **(2)** అయినప్పుడు, దానిని ఈ క్రింది విధంగా గుర్తించవలెను.

1 | ① | ● | ③ | ④ |

7. OMR సమాధాన పత్రమును మడవటం గాని, చింపటం గాని, గీతలు గీయటం గాని, పిన్ చేయటం గాని లేదా ఏదైనా రఫ్ వర్క్ గాని చేసినచో, మీ OMR సమాధాన పత్రం **పరిగణించబడదు**.

8. సమాధానములను ప్రశ్నపత్రము పై **గుర్తించరాదు**. దీనిని అతిక్రమించినచో తీవ్రంగా పరిగణించబడుతుంది.

9. రఫ్ వర్క్ ను ప్రశ్న పత్రంలోని చివరి పేజీలో మాత్రమే చేయాలి. వేరే ఎక్కడా చేయరాదు.

10. కాలిక్యులేటర్లు, మ్యాథమెటికల్/లాగ్ టేబుల్స్, మొబైల్ ఫోన్లు, బ్లూటూత్ ఇన్‌స్ట్రుమెంట్స్ డిజిటల్ వాచీలు మొదలైన ఏ రకమైన ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష హాల్‌లోకి తీసుకొని రాకూడదు. ఆ విధమైన పరికరాలను కలిగి ఉన్నట్లైతే దానిని చీటింగ్‌గా పరిగణించి, కఠినమైన చర్య తీసుకోబడును.

11. G.O. Ms. No. 385, GA (Ser.A) Dept., dt: 18/10/2016 ప్రకారం, ఏ అభ్యర్థి అయినా చీటింగ్/కాపీ మొదలగునవి చేయడానికి ప్రయత్నించినట్లైతే వారు అభియోగము (పోలీసు కేసు) మరియు బహిష్కరణకు గురి అవుతారు.

12. పరీక్ష హాలులో అభ్యర్థులు పరీక్ష పూర్తి అయ్యే వరకు ($2\frac{1}{2}$ గంటలు) ఉండవలెను. ఏ అభ్యర్థి గాని పరీక్ష మధ్యలో ఎట్టి పరిస్థితులలోనూ బయటకు పంపబడరు.

13. పరీక్ష హాలును వదిలి వెళ్ళునపుడు, అభ్యర్థి తన OMR సమాధాన పత్రం పైనున్న పత్రము (ఒరిజినల్) ను అక్కడ ఉన్న పర్యవేక్షకునికి (Invigilator) ఇచ్చి, రెండవ OMR సమాధాన పత్రంను (నకలు) తీసుకొని వెళ్ళవచ్చును. OMR సమాధాన పత్రం (Original) ను వెంట తీసుకొనివెళ్ళినచో క్రిమినల్ నేరంగా పరిగణించబడును.

## INSTRUCTIONS

1. The Question Paper contains **150** questions. Each question carries **1** mark. For each wrong answer 1/3rd mark will be deducted.

2. The Question Paper is set in English and translated into Telugu language. **The English version will be considered as the authentic version for valuation purpose**.

3. Please check the Question Paper and ensure that it contains all the questions. If you find any defect in the Question Paper or OMR Answer Sheet, please get it replaced immediately. The OMR Answer Sheet is in duplicate. Do not separate the copies. The markings on the first page will automatically come on the second copy also. The first copy (Original) will be retained for evaluation and the second copy (Duplicate) can be taken by the candidate.

4. Write your Registered Number on the top of the Question Paper. On the right hand corner of the first page, the Question Paper Series is printed as Ⓐ or Ⓑ or Ⓒ or Ⓓ. On the OMR Answer Sheet, Side-1 at the right top corner at Part C, the Question Paper Series is printed as Ⓐ Ⓑ Ⓒ Ⓓ. **Darken the appropriate circle, as per your Question Paper Series with Blue/ Black Ball point pen. Gel pens/pencils are not allowed.**

**Example to fill up the Question Paper Series on the OMR Answer Sheet**

If your Question Paper Series is **A**, please fill as shown below :

● Ⓑ Ⓒ Ⓓ

***If you have not marked the Question Paper Series on the OMR Answer Sheet, Side-1 at Part C with blue/black ball point pen, or marked in a way that it leads to discrepancy in determining the exact Question Paper Series, then your Answer Sheet will be invalidated without any further notice. No correspondence will be entertained in the matter.***

5. Please get the signature of the Invigilator affixed in the space provided at the top of the OMR Answer Sheet. The OMR Answer Sheet without the signature of the Invigilator will be **invalidated**.

6. Each question is followed by 4 answer choices. Of these, you have to carefully select one correct answer and mark it on the OMR Answer Sheet by completely darkening the appropriate circle for the question. If more than one circle is darkened, the answer will not be valued at all. Use Blue or Black Ball point pen to make thick mark to fill the circle completely. Make **no** other stains or marks. Using **Whitener/Blade/Eraser/Chalk Powder anywhere on the OMR Answer Sheet or any kind of tampering to change the answers on OMR Answer Sheet will lead to invalidation of the entire OMR Answer Sheet.**

   **e.g.** : If the answer for Question No. **1** is Answer choice **(2)**, it should be marked as follows :

   1 | ① | ● | ③ | ④ |

7. Do **not** fold, tear, wrinkle, tie, staple, do any rough work or make any stray marks on the OMR Answer Sheet. Otherwise your OMR Answer Sheet will be **invalidated**.

8. Do **not** mark answer choices on the Question Paper. Violation of this will be viewed seriously.

9. Rough work may be done on the last page of the Question Paper only. It should not be done anywhere else.

10. Any type of Electronic Devices such as Calculators, Mathematical/Log Tables, Mobile Phones, Bluetooth instruments, Digital Watches etc., should not be brought into the Examination Hall. If found in possession of such devices, it will be considered as cheating and strict action taken.

11. As per G.O. Ms. No. 385, GA (Ser.A) Dept., dt: 18/10/2016, if any candidate attempts to use any means to cheat/copy etc., he/she is liable for prosecution (Police Case) and debarment.

12. Candidates should stay in the Examination Hall till expiry of Full Time i.e. 2½ Hours. No candidate shall be allowed to leave the Hall in the middle of the examination under any circumstances.

13. Before leaving the examination hall, the candidate should hand over the OMR Answer Sheet top sheet (Original) to the Invigilator and carry the bottom sheet (Duplicate) for his/her record. Carrying away Original OMR Answer Sheet will be a criminal offence.

1. Which of the following lens is used to correct myopia ?
   (1) Convex lens (2) Concave lens (3) Bifocal lens (4) Cylindrical lens

   కింది వాటిలో ఏ లెన్స్‌ను మయోపియాను సరి చేయడానికి ఉపయోగిస్తారు ?
   (1) కుంభాకార లెన్స్ (2) పుటాకార లెన్స్ (3) బైఫోకల్ లెన్స్ (4) స్థూపాకార లెన్స్

2. Which of the following scientist stated the right-hand thumb rule ?
   (1) Maxwell (2) Einstein (3) Fleming (4) Orsted

   కింది శాస్త్రవేత్తలలో కుడిచేతి బొటనవేలు నియమాన్ని చెప్పినది ఎవరు ?
   (1) మాక్స్వెల్ (2) ఐన్‌స్టీన్ (3) ఫ్లెమింగ్ (4) ఓర్స్టెడ్

3. Under what conditions the resistivity of the material does not change ?
   (1) When the material is changed
   (2) When the temperature is changed
   (3) When the shape of the resistor is changed
   (4) When both the material and temperature are changed

   ఏ పరిస్థితులలో పదార్థం యొక్క నిరోధకత మారదు ?
   (1) పదార్థం మారినప్పుడు
   (2) ఉష్ణోగ్రత మారినప్పుడు
   (3) నిరోధకం ఆకారం మారినప్పుడు
   (4) పదార్థం మరియు ఉష్ణోగ్రత రెండూ మారినప్పుడు

4. Name the type of mirror used in the headlights of a car.
   (1) plane (2) concave
   (3) convex (4) either plane or convex

   కారు హెడ్‌లైట్లలో ఉపయోగించే అద్దం రకాన్ని పేర్కొనండి.
   (1) తలం (2) పుటాకారం
   (3) కుంభాకారం (4) తలం లేదా కుంభాకారం

5. Fuel used in thermal power plant is
   (1) water (2) uranium (3) bio-mass (4) fossil fuel(s)

   థర్మల్ పవర్ ప్లాంట్‌లో ఉపయోగించే ఇంధనం
   (1) నీరు (2) యురేనియం (3) బయో-మాస్ (4) శిలాజ ఇంధనం(లు)

6. Who is known as the father of genetics ?
(1) Gregor Mendel (2) Charles Darwin
(3) Louis Pasteur (4) Watson and Crick
జన్యుశాస్త్ర పితామహుడిగా ఎవరిని పిలుస్తారు ?
(1) గ్రెగర్ మెండెల్ (2) చార్లెస్ డార్విన్
(3) లూయిస్ పాశ్చర్ (4) వాట్సన్ మరియు క్రిక్

7. Which of the following represents a food-chain ?
(1) Grass, wheat and mango (2) Grass, goat and human
(3) Goat, cow and elephant (4) Grass, fish and goat
కింది వాటిలో ఏది ఆహార గొలుసును సూచిస్తుంది ?
(1) గడ్డి, గోధుమ మరియు మామిడి (2) గడ్డి, మేక మరియు మానవుడు
(3) మేక, ఆవు మరియు ఏనుగు (4) గడ్డి, చేప మరియు మేక

8. Which of the following represents the gap between two neurons ?
(1) dendrite (2) impulse (3) axon (4) synapse
కింది వాటిలో ఏది రెండు న్యూరాన్ల మధ్య అంతరాన్ని సూచిస్తుంది ?
(1) డెండ్రైట్ (2) ప్రేరణ (3) ఆక్సాన్ (4) సినాప్స్

9. Which of the following is not a part of the female reproductive system in human beings ?
(1) Ovary (2) Uterus (3) Vas deferens (4) Fallopian tube
ఈ క్రింది వాటిలో ఏది మానవులలో, స్త్రీ పునరుత్పత్తి వ్యవస్థలో భాగం కాదు ?
(1) అండాశయం (2) గర్భాశయం (3) వాస్ డిఫెరెన్స్ (4) ఫెలోపియన్ ట్యూబ్

10. The kidneys in human beings are a part of which of the following system ?
(1) nutrition (2) respiration (3) transportation (4) excretion
మానవులలో మూత్రపిండాలు కింది వాటిలో ఏ వ్యవస్థలో భాగం ?
(1) పోషణ (2) శ్వాసక్రియ (3) రవాణా (4) విసర్జన

11. What happens when dilute hydrochloric acid is added to iron fillings ?
(1) No reaction takes place
(2) Chlorine gas and iron hydroxide are produced
(3) Hydrogen gas and iron chloride are produced
(4) Iron salt and water are produced
ఇనుప రజనులకు పలుచన హైడ్రోక్లోరిక్ ఆమ్లం కలిపినపుడు ఏమి జరుగుతుంది ?
(1) ఎటువంటి ప్రతిచర్య జరగదు
(2) క్లోరిన్ వాయువు మరియు ఐరన్ హైడ్రాక్సైడ్ ఉత్పత్తి అవుతాయి
(3) హైడ్రోజన్ వాయువు మరియు ఐరన్ క్లోరైడ్ ఉత్పత్తి అవుతాయి
(4) ఇనుప లవణం మరియు నీరు ఉత్పత్తి అవుతాయి

**12.** A solution reacts with crushed-egg shells to give a gas that turns lime water milky. The solution contains

(1) NaCl (2) HCl (3) LiCl (4) KCl

ఒక ద్రావణం పిండిచేసిన గుడ్డు పెంకులతో చర్య జరిపి సున్నపు నీటిని పాలలాగా మార్చే వాయువును ఇస్తుంది. ఆ ద్రావణంలో ________ ఉంటుంది.

(1) NaCl (2) HCl (3) LiCl (4) KCl

**13.** Food cans are coated with Tin and not with Zinc because

(1) Zinc is more reactive than Tin
(2) Zinc is costlier than Tin
(3) Zinc is less reactive than Tin
(4) Zinc has a higher melting point than Tin

ఆహార డబ్బాలను జింక్‌తో కాకుండా టిన్‌తో పూత పూస్తారు ఎందుకంటే

(1) జింక్ టిన్ కంటే ఎక్కువ రియాక్టివ్‌గా ఉంటుంది
(2) జింక్ టిన్ కంటే ఖరీదైనది
(3) జింక్ టిన్ కంటే తక్కువ రియాక్టివ్‌గా ఉంటుంది
(4) జింక్ టిన్ కంటే ఎక్కువ ద్రవీభవన స్థానం కలిగి ఉంటుంది

**14.** What is the smallest unit of information ?

(1) A byte (2) A bit (3) A block (4) A nibble

సమాచారం యొక్క అతి చిన్న యూనిట్ ఏది ?

(1) ఒక బైట్ (2) ఒక బిట్ (3) ఒక బ్లాక్ (4) ఒక నిబ్బల్

**15.** What is the use of a Firewall in Network Security ?

(1) To prevent illegal network access
(2) To speed up internet connection
(3) To enhance Wi-Fi signal strength
(4) To encrypt data transmission

నెట్‌వర్క్ సెక్యూరిటీలో ఫైర్‌వాల్ ఉపయోగం ఏమిటి ?

(1) అక్రమ నెట్‌వర్క్ యాక్సెస్‌ను నిరోధించడానికి
(2) ఇంటర్నెట్ కనెక్షన్‌ను వేగవంతం చేయడానికి
(3) Wi-Fi సిగ్నల్ బలాన్ని పెంచడానికి
(4) డేటా ట్రాన్స్‌మిషన్‌ను ఎన్‌క్రిప్ట్ చేయడానికి

**16.** What is the meaning of pH ?

(1) To measure the pressure of liquid
(2) To measure the density of a solution
(3) To measure the pressure of a blood
(4) Potential of hydrogen

pH అనగానేమి ?

(1) ద్రవ పీడనాన్ని కొలవడం
(2) ఒక ద్రావణం యొక్క సాంద్రతను కొలవడం
(3) రక్త పీడనాన్ని కొలవడం
(4) హైడ్రోజన్ యొక్క సామర్థ్యాన్ని సూచిస్తుంది

**17.** Which is fastest form of data transmission ?

(1) Optical fiber (2) Copper cable (3) Radio waves (4) Satellite signal

డేటా ప్రసారం యొక్క వేగవంతమైన రూపం ఏది ?

(1) ఆప్టికల్ ఫైబర్ (2) కాపర్ కేబుల్ (3) రేడియో తరంగాలు (4) ఉపగ్రహ సంకేతం

**18.** Which disease was declared eradicated by WHO in 1980 ?

(1) Polio (2) Small pox (3) Measles (4) Tuberculosis

1980 లో WHO ఏ వ్యాధిని నిర్మూలించిందని ప్రకటించింది ?

(1) పోలియో (2) మశూచి (3) మీజిల్స్ (4) క్షయ

**19.** For mineral exploration, with which country did India sign an agreement in February 2025 ?

(1) China (2) Japan (3) Argentina (4) Brazil

ఖనిజాల అన్వేషణ కోసం 2025 ఫిబ్రవరిలో భారతదేశం ఏ దేశంతో ఒప్పందం కుదుర్చుకుంది ?

(1) చైనా (2) జపాన్ (3) అర్జెంటీనా (4) బ్రెజిల్

**20.** What is the primary purpose of India's Surya VHF radar ?

(1) Weather Forecasting (2) Tracking Stealth Aircraft
(3) Communication Relay (4) Satellite Navigation

భారతదేశంలోని సూర్యా VHF రాడార్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం ఏమిటి ?

(1) వాతావరణ సూచనలు (2) స్టెల్త్ విమానాలను ట్రాక్ చేయడం
(3) కమ్యూనికేషన్ రిలే (4) ఉపగ్రహ నావిగేషన్

**21.** Indian National Maritime Heritage Complex is located in

(1) Kozhikode (2) Vishakhapatnam (3) Sindhudurg (4) Lothal

ఇండియన్ నేషనల్ మరిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్ ఎక్కడ స్థితమైంది ?

(1) కోజికోడ్ (2) విశాఖపట్టణం (3) సింధుదుర్గ్ (4) లోతల్

**22.** The 'SHRESTH' initiative, recently launched in August 2025 in Andhra Pradesh aims to improve which sector ?

(1) Digital Infrastructure (2) Health Regulatory System
(3) Irrigation Projects (4) Road Connectivity

ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల ఆగస్టు 2025 న ప్రారంభించిన శ్రేష్ఠ కార్యక్రమం ఏ రంగాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకుంది ?

(1) డిజిటల్ మౌలిక వ్యవస్థ (2) ఆరోగ్య నియంత్రణ వ్యవస్థ
(3) పథకాల నీరుపారుదల (4) రహదారి కనెక్టివిటి

**23.** In April 2025, the Government of Andhra Pradesh has issued the Innovation and Startup Policy (4.0), 2024-29 and which department issued the policy ?

(1) ITE&C (Promotions) Dept. (2) Industries and Commerce Dept.
(3) Finance Dept. (4) Labour Dept.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏప్రిల్ 2025 లో ఇన్నోవేషన్ మరియు స్టార్టప్ పాలసీ (4.0), 2024-29 ను జారీ చేసింది. ఈ పాలసీని ఏ శాఖ జారీ చేసింది ?

(1) ఐటీఈ&సి (ప్రమోషన్స్) శాఖ (2) పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ
(3) ఆర్థిక శాఖ (4) కార్మిక శాఖ

**24.** Under which policy framework is the "One Entrepreneur in One Family" goal embedded ?

(1) Andhra Pradesh Vision 2047
(2) Digital Andhra Pradesh Strategy
(3) Andhra Pradesh MSME and Entrepreneur Development Policy (2024 – 2029)
(4) National Start-up India Trigger Plan

"One Entrepreneur in One Family" (ఒక కుటుంబం-ఒక వ్యాపారవేత్త) లక్ష్యం ఏ విధాన రూపకల్పన (పాలసీ ఫ్రేమ్ వర్క్) లో భాగంగా పొందుపరచబడినది ?

(1) ఆంధ్రప్రదేశ్ విజన్ 2047
(2) డిజిటల్ ఆంధ్రప్రదేశ్ స్ట్రాటజీ
(3) ఆంధ్రప్రదేశ్ MSME మరియు ఎంట్రప్రెన్యూర్ డెవలప్మెంట్ పాలసీ (2024-2029)
(4) నేషనల్ స్టార్టప్ ఇండియా ట్రిగర్ ప్రణాళిక

**25.** What does the A.P. Government's LIFT Policy stand for ?

(1) Loan Incentive for Fast Tech (2) Land Incentive for Tech Hubs
(3) Local Innovation and Finance Trust (4) Labour Incentives for Tech Firms

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ 'LIFT' పాలసీ అంటే ఏమిటి ?

(1) లోన్ ఇన్సెంటివ్ ఫార్ ఫాస్ట్ టెక్ (2) ల్యాండ్ ఇన్సెంటివ్ ఫార్ టెక్ హబ్స్
(3) లోకల్ ఇన్నోవేషన్ మరియు ఫైనాన్స్ ట్రస్ట్ (4) లేబర్ ఇన్సెంటివ్ ఫార్ టెక్ ఫర్మ్స్

**26.** Who inaugurated North East Conclave, 2025 at the campus of IIM Shillong in Meghalaya ?

(1) Narendra Modi (2) Amit Shah
(3) Draupadi Murmu (4) Nirmala Sitaraman

నార్త్ ఈస్ట్ కాన్క్లేవ్-2025 ను కాంపస్ ఆఫ్ IIM షిల్లాంగ్ మేఘాలయలో ఎవరు ప్రారంభించారు ?

(1) నరేంద్ర మోది (2) అమిత్ షా
(3) ద్రౌపది ముర్ము (4) నిర్మలా సీతారామన్

**27.** Which State Government is set to introduce Saheli Smart Card to enable free bus travel for women ?

(1) New Delhi (2) Andhra Pradesh (3) Uttar Pradesh (4) Telangana

ఏ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 'సహేలీ స్మార్ట్ కార్డు'ను ప్రవేశపెడుతున్నది ?

(1) న్యూ ఢిల్లీ (2) ఆంధ్రప్రదేశ్ (3) ఉత్తర ప్రదేశ్ (4) తెలంగాణ

28. Which State hosted FIDE World Cup Chess in 2025 ?
(1) New Delhi (2) Goa (3) Tamil Nadu (4) Karnataka
ఫిడే (FIDE) వరల్డ్ కప్ చెస్ 2025 కి ఆతిథ్యం ఇచ్చిన రాష్ట్రం
(1) న్యూఢిల్లీ (2) గోవా (3) తమిళనాడు (4) కర్ణాటక

29. As per State Energy Efficiency Index, 2024 released by BEE (Bureau of Energy Efficiency), which State stood as top performer ?
(1) Tamil Nadu (2) Andhra Pradesh (3) Maharashtra (4) Uttar Pradesh
BEE (బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ) విడుదల చేసిన 'ఎనర్జీ ఎఫిషియన్సీ ఇండెక్స్–2024' ప్రకారం, ఏ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచింది ?
(1) తమిళనాడు (2) ఆంధ్రప్రదేశ్ (3) మహారాష్ట్ర (4) ఉత్తర ప్రదేశ్

30. In which IIT is the research cell 'Agnishodh' inaugurated by the Army ?
(1) IIT Madras (2) IIT Pune (3) IIT Dehradun (4) IIT Delhi
ఏ IIT లో 'అగ్నిశోధ్' అనే పరిశోధనా విభాగాల (రీసెర్చ్ సెల్) ని ఆర్మీ ప్రారంభించినది ?
(1) IIT మద్రాస్ (2) IIT పూణే (3) IIT డెహ్రాడూన్ (4) IIT ఢిల్లీ

31. Who became the first Woman to head Railway Protection Force in its 143 years of history ?
(1) Vyomika Singh (2) Swapna Shukla (3) Sophia Qureshi (4) Sonali Mishra
143 సంవత్సరాల చరిత్రలో, రైల్వే రక్షణ దళం (RPF) కి మొదటి మహిళా అధిపతిగా ఎవరు నియమితులయ్యారు ?
(1) వ్యోమికా సింగ్ (2) స్వప్న శుక్లా (3) సోఫియా ఖురేషి (4) సోనాలి మిశ్రా

32. Inter State water dispute over the Banakacherla Reservoir Project was between which of the following states ?
(1) Telangana and Andhra Pradesh
(2) Telangana and Karnataka
(3) Andhra Pradesh and Tamil Nadu
(4) Andhra Pradesh and Odisha
"భనకచర్ల రిజర్వాయరు ప్రాజెక్టు" కు సంబంధించిన అంతర్రాష్ట్ర జల వివాదం ఏ రాష్ట్రాల మధ్య నెలకొంది ?
(1) తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్
(2) తెలంగాణా మరియు కర్ణాటక
(3) ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు
(4) ఆంధ్రప్రదేశ్ మరియు ఒడిశా

33. Who launched Nayi-Disha initiative which is to reintegrate the school dropouts ?
(1) Delhi Police
(2) Government of India
(3) Child Rights and You (CRY)
(4) Nanhi Kali
స్కూల్ డ్రాపౌట్స్‌ను తిరిగి స్కూళ్ళకు రప్పించేందుకు ఉద్దేశించిన 'నయీ–దిశను' ఎవరు ప్రారంభించారు ?
(1) ఢిల్లీ పోలీస్
(2) భారత ప్రభుత్వము
(3) చైల్డ్ రైట్స్ ఎండ్ యు (CRY)
(4) నన్హీ కలి

**34.** Which of the following State Government Cabinet approved the 'Gaja Mitra' scheme to tackle Human – Elephant conflict ?

(1) Karnataka (2) Assam (3) Andhra Pradesh (4) Madhya Pradesh

'మానవ-ఏనుగుల సంఘర్షణ'ను అధిగమించేందుకు, 'గజమిత్ర' అను స్కీమ్‌ను ఏ రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ ఆమోదించినది ?

(1) కర్ణాటక (2) అస్సాం (3) ఆంధ్రప్రదేశ్ (4) మధ్యప్రదేశ్

**35.** Indrajit Gupta Committee is related to

(1) Electoral Reforms
(2) Banking Sector Reforms
(3) Schedule Caste Reforms
(4) Criminal Justice Reforms

ఇంద్రజిత్ గుప్తా కమిటీ దీనికి సంబంధించినది ?

(1) ఎన్నికల సంస్కరణలు
(2) బ్యాంకింగ్ రంగ సంస్కరణలు
(3) షెడ్యూల్డు కులాల సంస్కరణలు
(4) క్రిమినల్ జస్టిస్ సంస్కరణలు

**36.** Mithi river recently seen in news is located in which city ?

(1) Bangalore (2) Pune (3) Bhopal (4) Mumbai

ఈ మధ్య కాలంలో వార్తల్లో నిలిచిన 'మిథి' నది ఏ నగరంలో ఉంది ?

(1) బెంగళూరు (2) పూణె (3) భోపాల్ (4) ముంబై

**37.** Under Gajapthi Rule, the revenue officers in Southern regions were called as

(1) Khandadhipathi (2) Bisayee (3) Naidu (4) Pradhan

గజపతుల కాలంలో, దక్షిణ ప్రాంతంలో రెవెన్యూ అధికారులను ఈ విధంగా పిలిచేవారు.

(1) ఖండాధిపతి (2) బిషయీ (3) నాయుడు (4) ప్రధాన్

**38.** According to the Matsya Purana, which dynasty had 29 rulers, who ruled for 456 years ?

(1) Iakshvaku (2) Sathavahana (3) Vakataka (4) Vishnukundi

మత్స్యపురాణం ప్రకారం, ఏ రాజవంశానికి చెందిన 29 పాలకులు, 456 సంవత్సరాలు పాలించారు ?

(1) ఇక్ష్వాకులు (2) శాతవాహనులు (3) వకటక (4) విష్ణుకుండినిలు

**39.** Samudra Guptha's conquests were described in a Sanskrit inscription on

(1) Mehrauli Pillar
(2) Junagadh Rock Inscription
(3) Allahabad Pillar
(4) Nasik Cave Inscription

సముద్రగుప్తుని విజయాలు సంస్కృతంలో ఈ శాసనంలో వర్ణించబడ్డాయి.

(1) మెహ్రౌలి స్తంభము
(2) జునాఘడ్ శాసనం
(3) అలహాబాద్ స్తంభము
(4) నాశిక్ గుహ శాసనం

40. In ancient times, the Indus region was known as
(1) Dilmun (2) Meluha (3) Makan (4) Surkotada
ప్రాచీన కాలంలో, సింధు ప్రాంతాన్ని ఈ విధంగా పిలిచేవారు.
(1) దిల్మున్ (2) మెలూహా (3) మకాన్ (4) సుర్కోటడ

41. The Founder of Sikhism is
(1) Guru Nanak (2) Ram Dev (3) Kabir (4) Ekanath
సిక్కు మతాన్ని స్థాపించినది
(1) గురునానక్ (2) రామ్ దేవ్ (3) కబీర్ (4) ఏకనాథ్

42. _______ looked after finance during the reign of Shivaji.
(1) Dabir (2) Sari Naubat (3) Amatya (4) Sachiv
'శివాజీ' కాలంలో ఫైనాన్స్ (ద్రవ్యం) వ్యవహారాలను చూసేది ?
(1) దాబిర్ (2) సరి-నౌబత్ (3) అమాత్య (4) సచివ్

43. Vasco da Gama reached Calicut in
(1) 1498 (2) 1499 (3) 1501 (4) 1556
వాస్కో డ గామా, 'కాలికట్' చేరిన సంవత్సరం
(1) 1498 (2) 1499 (3) 1501 (4) 1556

44. The Third Carnatic War was concluded by the Treaty of _________ in 1763.
(1) London (2) Paris (3) Madras (4) Mahe
1763 లో 'మూడవ కర్ణాటక యుద్ధం', ఏ సంధితో ముగిసింది ?
(1) లండన్ (2) పారిస్ (3) మద్రాస్ (4) మహే

45. Sati was abolished by
(1) Munro (2) Minto (3) William Bentinck (4) Curzon
'సతి' ఎవరిచే నిషేధించబడినది ?
(1) మున్రో (2) మింటో (3) విలియం బెంటింక్ (4) కర్జన్

46. Who formed the forward block in 1939 ?
(1) Joshi (2) Subhash Chandra Bose
(3) Rao Bahadur (4) Sinha
1939 లో 'ఫార్వార్డు బ్లాకు'ను స్థాపించినది
(1) జోషి (2) సుభాష్ చంద్ర బోసు
(3) రావ్ బహదూర్ (4) సిన్హా

**47.** 'Raja Sekhara Charitram', the first Telugu Novel was written by

(1) Gourava Raju (2) Kandukuri Veereshalingam

(3) Venkataraya Sastri (4) Malladi Achama Sastri

తెలుగులో మొదటి నవల, 'రాజశేఖర చరిత్రము' రచించినది.

(1) గౌరవ రాజు (2) కందుకూరి వీరేశలింగం

(3) వెంటకరాయ శాస్త్రి (4) మల్లాది అచ్చమ శాస్త్రి

**48.** In 1918, the New Andhra Congress Circle was formed under the Presidentship of

(1) Kesava Pillai (2) Patro

(3) Nyapati Subba Rao (4) B. N. Sarma

ఎవరి అధ్యక్షతలో, 1918 లో కొత్త 'ఆంధ్ర కాంగ్రెస్ సర్కిల్' ఏర్పడినది ?

(1) కేశవ పిళ్లై (2) పాత్రో

(3) న్యాపతి సుబ్బారావు (4) బి. ఎస్. శర్మ

**49.** Alluri Sitarama Raju was born in ________ village.

(1) Chellur (2) Moggallu (3) Nadimpalle (4) Damanapalli

ఏ గ్రామంలో అల్లూరి సీతారామరాజు జన్మించారు ?

(1) చెల్లూర్ (2) మోగల్లు (3) నడింపల్లె (4) దమనపల్లి

**50.** Gopichand popularised Marxist ideas by his writings in

(1) Humanist (2) Pratibha (3) Prajamitra (4) Udayani

మార్క్సిస్ట్ ఆలోచనలను, గోపిచంద్ ఏ పత్రికలో రచనల ద్వారా ప్రాచుర్యంలోకి తెచ్చారు ?

(1) హ్యూమనిస్టు (2) ప్రతిభ (3) ప్రజామిత్ర (4) ఉదాయని

**51.** The Constituent Assembly set up a Linguistic Province Committee under the Chairmanship of

(1) Sitaram (2) Kala Venkat Rao (3) Khosla (4) S. K. Dar

రాజ్యాంగ సభ, భాషా ప్రయుక్త రాష్ట్రాల కమిటీని ఎవరి సారథ్యంలో ఏర్పాటు చేసింది ?

(1) సీతారాం (2) కళా వెంకట్రావు (3) ఖోస్లా (4) ఎస్. కె. ధార్

**52.** In 1921, Tanguturi Prakasam started the English Daily, namely

(1) Swarajya (2) Herald (3) Tribune (4) Madras Mail

1921 లో టంగుటూరి ప్రకాశంచే ప్రారంభించబడిన ఇంగ్లీషు దిన పత్రిక

(1) స్వరాజ్య (2) హెరాల్డ్ (3) ట్రిబ్యూన్ (4) మద్రాసు మెయిల్

**53.** The Ajanta Caves are related to which religion ?

(1) Jainism (2) Buddhism (3) Hinduism (4) Zoroastrianism

అజంతా గుహలు ఏ మతానికి చెందినవి ?

(1) జైనిజం (2) బుద్ధిజం (3) హిందు (4) జోరాస్ట్రియనిజం

54. Who gave the slogan "Do or Die" ?

(1) Jawaharlal Nehru
(2) Subhash Chandra Bose
(3) Mahatma Gandhi
(4) Bhagat Singh

"చేయండి లేదా చావండి" (Do or Die) నినాదాన్ని ఇచ్చినది

(1) జవహర్‌లాల్ నెహ్రూ
(2) సుభాష్ చంద్రబోస్
(3) మహాత్మా గాంధీ
(4) భగత్ సింగ్

55. The tropic of cancer passes through how many States of India ?

(1) 6 (2) 7 (3) 8 (4) 9

'కర్కాట రేఖ', మనదేశంలోని ఎన్ని రాష్ట్రాల గుండా పోతుంది ?

(1) 6 (2) 7 (3) 8 (4) 9

56. The Penna river flows into which water body ?

(1) Arabian Sea
(2) Bay of Bengal
(3) Indian Ocean
(4) Pacific Ocean

'పెన్నా' నది దేనిలోకి ప్రవహిస్తుంది ?

(1) అరేబియా సముద్రం
(2) బంగాళా ఖాతం
(3) హిందూ మహాసముద్రం
(4) పసిఫిక్ మహాసముద్రం

57. Which Indian State has the highest installed solar power capacity as of 2024 ?

(1) Rajasthan (2) Gujarat (3) Andhra Pradesh (4) Tamil Nadu

మనదేశంలో, ఏ రాష్ట్రంలో 2024 నాటికి అత్యధిక సౌరశక్తి స్థాపిత సామర్థ్యం కలదు ?

(1) రాజస్థాన్ (2) గుజరాత్ (3) ఆంధ్రప్రదేశ్ (4) తమిళనాడు

58. Which A.P. District is famous for the production of Mica blocks used in Electronics ?

(1) Nellore (2) Kadapa (3) Prakasham (4) Vijayanagaram

ఆంధ్రప్రదేశ్‌లోని ఏ జిల్లా, ఎలక్ట్రానిక్స్‌లో ఉపయోగించే 'మైకా బ్లాకుల' తయారీకి ప్రసిద్ధి ?

(1) నెల్లూరు (2) కడప (3) ప్రకాశం (4) విజయనగరం

59. Which crops is most suitable for black soils in Rayalaseema region ?

(1) Cotton (2) Jowar (3) Paddy (4) Tobacco

రాయలసీమలోని నల్లరేగడి నేలలు ఏ పంటకు అత్యంత అనుకూలమైనది ?

(1) ప్రత్తి (2) జొన్నలు (3) వరి (4) పొగాకు

60. The Pulicat Lake is separated from the Bay of Bengal by which Island ?

(1) Sriharikota (2) Netrani (3) Sagar Island (4) Pamban

పులికాట్ సరస్సును బంగాళాఖాతం నుండి ఏ దీవి విడదీయుచున్నది ?

(1) శ్రీహరికోట (2) నేత్రాని (3) సాగర్ దీవి (4) పంబన్

61. The Seshachalam Hills in Tirupathi are part of which hill range ?
(1) Eastern Ghats (2) Western Ghats (3) Vindhyas (4) Satpura
తిరుపతిలో గల శేషాచలం కొండలు, దీనిలో భాగము
(1) తూర్పు కనుమలు (2) పశ్చిమ కనుమలు (3) వింధ్య పర్వతాలు (4) సాత్పురా పర్వతాలు

62. Which city in Andhra Pradesh is known as the City of Destiny ?
(1) Vijayawada (2) Vishakhapatnam (3) Tirupathi (4) Rajamundry
'సిటీ ఆఫ్ డెస్టినీ' (గమ్య నగరం) గా ప్రసిద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్‌కి చెందిన నగరం
(1) విజయవాడ (2) విశాఖపట్టణం (3) తిరుపతి (4) రాజమండ్రి

63. Which Thermal Plant is located in Vishakhapatnam district ?
(1) Vijayawada Thermal Plant (2) Simhadri Thermal Plant
(3) Vizag Thermal Plant (4) Kothagudam Thermal Plant
విశాఖపట్టణం జిల్లాలో గల థర్మల్ ప్లాంట్ ?
(1) విజయవాడ థర్మల్ ప్లాంట్ (2) సింహాద్రి థర్మల్ ప్లాంట్
(3) వైజాగ్ థర్మల్ ప్లాంట్ (4) కొత్తగూడెం థర్మల్ ప్లాంట్

64. What is the India's total percent of area in total Geographical area of the World ?
(1) 2.6% (2) 2.4% (3) 2.2% (4) 2.1%
ప్రపంచపు మొత్తం భూభాగంలో, భారతదేశపు భూభాగపు వంతు
(1) 2.6% (2) 2.4% (3) 2.2% (4) 2.1%

65. Which of the following channels of sea separates India and Sri Lanka ?
(1) Palk Strait (2) Bering Strait
(3) Gulf Strait (4) Malacca Strait
క్రింది ఏ సముద్రపు చానెల్, ఇండియా మరియు శ్రీలంకను విడదీయుచున్నది ?
(1) పాక్ జలసంధి (2) బేరింగ్ జలసంధి
(3) గల్ఫ్ జలసంధి (4) మలకా జలసంధి

66. Which Himalayan part is lying between the Kali and Teesta River ?
(1) Assam Himalayas (2) Punjab Himalayas
(3) Nepal Himalayas (4) Kashmir Himalayas
కాళీ మరియు తీస్తా నదుల మధ్య గల హిమాలయాల భాగం
(1) అస్సాం హిమాలయాలు (2) పంజాబ్ హిమాలయాలు
(3) నేపాల్ హిమాలయాలు (4) కశ్మీర్ హిమాలయాలు

67. Which river of the following is South based tributary of the river Ganga ?
(1) Ghaghara (2) Gandak (3) Kosi (4) Betwa
ఈ క్రింది వాటిలో ఏది, గంగా నదికి దక్షిణ భాగపు ఉపనది ?
(1) గగ్రా (2) గండక్ (3) కోసి (4) బెట్వా

68. What is objective of 'National River Conservation Plan' ?
(1) To improve water quality of rivers (2) To improve length of river
(3) To improve greenness of river (4) To improve the flow condition of river
'జాతీయ నదుల సంరక్షణా ప్రణాళికకు' (నేషనల్ రివర్ కంజర్వేషన్ ప్లాన్) ముఖ్య లక్ష్యం
(1) నదులలో నీటి నాణ్యతను పెంచుట (2) నది పొడవును మెరుగుపరచుట
(3) నది పచ్చదనాన్ని మెరుగుపరచుట (4) నది ప్రవాహ స్థితిని మెరుగుపరచటానికి

69. Which of the following is not a major control of the climate ?
(1) Latitude (2) Altitude
(3) Distance from sea (4) Distance from river
క్రింది వాటిలో ఏది, 'వాతావరణం యొక్క ప్రధాన నియంత్రణ' కాదు ?
(1) అక్షాంశం (2) ఎత్తు
(3) సముద్రం నుండి దూరం (4) నది నుండి దూరం

70. During which year Wildlife Protection Act was implemented in India ?
(1) 1982 (2) 1972 (3) 1992 (4) 1962
భారతదేశంలో ఏ సంవత్సరం నుండి వన్యప్రాణుల రక్షణ చట్టం అమలు చేయబడింది ?
(1) 1982 (2) 1972 (3) 1992 (4) 1962

71. Which of the following Indian State is having Laterite Soils ?
(1) Andhra Pradesh (2) Uttar Pradesh (3) Punjab (4) Haryana
భారతదేశంలోని, క్రింద ఇవ్వబడిన ఏ రాష్ట్రంలో 'లేటరైట్' నేలలు కలవు ?
(1) ఆంధ్రప్రదేశ్ (2) ఉత్తరప్రదేశ్ (3) పంజాబ్ (4) హర్యానా

72. In which State of India Corbet National Park is located ?
(1) Andhra Pradesh (2) Uttarkand (3) West Bengal (4) Madhya Pradesh
'కార్బెట్ నేషనల్ పార్క్' ఏ రాష్ట్రంలో కలదు ?
(1) ఆంధ్రప్రదేశ్ (2) ఉత్తరాఖండ్ (3) పశ్చిమ బెంగాల్ (4) మధ్యప్రదేశ్

73. Under which Article can the President of India Proclaim a National Emergency ?
(1) Article 352 (2) Article 356 (3) Article 360 (4) Article 365
ఏ ఆర్టికల్ ప్రకారం, భారతదేశ రాష్ట్రపతి, నేషనల్ ఎమర్జెన్సీ (జాతీయ అత్యవసర పరిస్థితి)ని ప్రకటించవచ్చు ?
(1) ఆర్టికల్ 352 (2) ఆర్టికల్ 356 (3) ఆర్టికల్ 360 (4) ఆర్టికల్ 365

**74.** Which Article of the Constitution deals with the Amendment procedure ?
(1) Article 360 (2) Article 368 (3) Article 370 (4) Article 320
రాజ్యాంగపు ఏ ఆర్టికల్ ప్రకారం, రాజ్యాంగ సవరణలు (అమెండ్‌మెంట్) చేయవచ్చును ?
(1) ఆర్టికల్ 360 (2) ఆర్టికల్ 368 (3) ఆర్టికల్ 370 (4) ఆర్టికల్ 320

**75.** Which of the following is not a feature of Indian Constitution ?
(1) Supremacy of Constitution (2) Independent Judiciary
(3) Dual Citizenship (4) Division of Powers
క్రింది వాటిలో భారత రాజ్యాంగపు లక్షణం కానిది
(1) రాజ్యాంగం యొక్క ఆధిపత్యం (2) స్వతంత్ర న్యాయవ్యవస్థ
(3) ద్వంద్వ పౌరసత్వం (4) అధికారాల విభజన

**76.** Who elects the Vice President of India ?
(1) Only members of Lok Sabha
